# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

# విశాఖపట్నం కేంద్రం

# ప్రాంతీయ వార్తలు

తేదీ: 13-04-2025 సమయం : సాయంకాలం 6 గం. 10 ని. లు

## ముఖ్యాంశాలు

- అనకాపల్లి జిల్లా కైలాసపట్నం బాణాసంచా తయారీ కేంద్రంలో ఈ రోజు సంభవించిన భారీ పేలుడులో 8 మంది మృతి చెందారు.
- రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో వందపడకల ఆసుపత్రులు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.
- రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి నూతన పాలసీ రూపొందిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.
- రాజస్థాన్ నుంచి కోస్తాంధ్ర వరకు ఉపరితల ద్రోణి విస్తరించి ఉన్న నేపథ్యంలో ఈ రోజు, రేపు రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది.

====================

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో బాణాసంచా తయారీ కేంద్రంలో ఈ రోజు భారీ పేలుడు సంభవించడంతో 8 మంది మృతి చెందారు. ఈ ఘటనలో మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పేలుడు సమయంలో పరిశ్రమలో 15 మంది కార్మికులు ఉన్నట్లు భావిస్తున్నారు. ఈ ఘటనపై కలెక్టర్ విజయకృష్ణన్ విచారణకు ఆదేశించారు. ఇదిలా ఉండగా ఈ విషాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హోంమంత్రి వి. అనిత, కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితుల ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. హోంమంత్రి అనిత, ఎంపీ సీ.ఎం.రమేష్ ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత పాత్రికేయులతో మాట్లాడుతూ... మృతుల కుటుంబాలకు 15 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేస్తామని ఆమె తెలియజేస్తూ....

(వాయిస్ 30 సెకన్లు)

====================

రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో వందపడకల ఆసుపత్రులు నిర్మించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని రాష్ట్ర విద్య, ఐ టి శాఖా మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ రోజు మంగళగిరిలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. మన ఇల్లు – మన లోకేష్ పట్టాల పంపిణీ కార్యక్రమంలో లబ్దిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. చిన్న కాకాని వద్ద 7.35 ఎకరాల్లో 52 కోట్ల 20 లక్షల రూపాయాల వ్యయంతో నిర్మించనున్న ఆసుపత్రి నిర్మాణానికి మంత్రులు అనగానికి సత్యప్రసాద్, కందుల దుర్గేష్ తో కలిసి నారా లోకేష్ భూమి పూజ చేశారు. అనంతరం టిడ్కో నివాసాల వద్ద ఏర్పాటు చేసిన సురక్షిత తాగునీటి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.... త్వరలో రాజధాని పనులు మొదలవుతాయని, మంగళగిరిని అన్ని రంగాల్లో ముందుండేలా చూసే బాధ్యత తనదని తెలుపుతూ...

(వాయిస్ 36 సెకన్లు)

====================

రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి నూతన పాలసీ రూపొందిస్తున్నామని పర్యాటక, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ రోజు విజయవాడలో ఒక సినిమా ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి పాత్రికేయులతో మాట్లాడారు. సినిమా షూటింగ్ లకు అనువైన ప్రాంతాలు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నాయని, చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి జరగాలన్నారు. రాష్ట్రంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందితే స్థానికంగా యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. హైదరాబాద్ తరహా స్టూడియోలు, రికార్డింగ్ థియేటర్లు, రీ రికార్డింగ్ థియేటర్లు తదితర మౌలిక సదుపాయాలు రాష్ట్రంలో కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.

విరామం

====================

మానసిక ఉల్లాసానికి విద్యార్థులు క్రీడలు, లలితకళలపై ఆసక్తి పెంచుకోవాలని అనంతపురం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శివ ప్రసాద్ యాదవ్ అన్నారు. ఈ రోజు ఆయన తన కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదవుకుని ఒత్తిడికి దూరంగా ఉంటే అవాంఛనీయ ఆలోచనలకు దూరంగా ఉంటూ, జీవితపు విలువ తెలుసుకోగలగుతారని తెలిపారు. అదేవిధంగా బాలికలు గుడ్ టచ్.. బాడ్ టచ్... పై అవగాహన పెంచుకోవాలని, బాల్య వివాహలకు దూరంగా ఉండాలని శివ ప్రసాద్ సూచిస్తూ...

(వాయిస్ 32 సెకన్లు)

====================

కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాల శాఖ, నెహ్రూయువ కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ఈ రోజు గుంటూరు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నెహ్రూయువకేంద్ర రాష్ట్ర సంచాలకులు అన్షుమన్ దాస్, స్థానిక శాసనసభ్యులు గళ్లా మాధవితో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుమారు 500 మంది విద్యార్థులు, ఎన్.సి.సి క్యాడెట్లతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్షుమన్ దాస్ ఆకాశవాణితో మాట్లాడతూ... రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

====================

రాజస్థాన్ నుంచి కోస్తాంధ్ర వరకు ఉపరితల ద్రోణి విస్తరించి ఉన్న నేపథ్యంలో ఈ రోజు, రేపు కోస్తా, రాయలసీమలో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు

వెల్లడించారు. రాబోయే 5 రోజులలో ఉరుములు, మెరుపులతో కూడిన వాతావరణం ఉంటుందని తెలిపారు. ఉత్తర కోస్తాలోని పలు జిల్లాల్లో వాడగాల్ల వాన పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి పేర్కొంటూ...

(వాయిస్ 31 సెకన్లు)

====================

శ్రీ సత్యసాయి జిల్లాలో ఈ రోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గరు మహిళలు మృతి చెందగా... మరో ఆరుగురు గాయాలపాలయ్యారు. పరిగి మండలం ధనపురం క్రాస్ వద్ద హైవేపై ఆటోను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో ఆటోలో 14 మంది ప్రయాణిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరంతా కోటిపి చౌడేశ్వరి ఆలయానికి వెళ్లి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. క్షతగాత్రులను హిందూపురం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళలు చనిపోవడం, పలువురు గాయపడటం తీవ్ర ఆవేదన కలిగించిందని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.

====================

తిరుమల శ్రీ వేకంటేశ్వర స్వామి వారి వీఐపీ బ్రేక్ దర్శనం కోసం సిఫారసు లేఖలతో వచ్చే భక్తులకు దర్శన ఎన్‌రోల్‌మెంట్ స్లిప్‌పైనే గదులు కేటాయించే విధానాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అదనపు ఈఓ కార్యాలయంలో ప్రారంభించారు.

====================

====================